బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి

వామపక్ష పార్టీ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-పలాస: ఎన్నికల బాండ్ల వివరాలను యస్‌బిఐ వెంటనే బహిర్గతం చేయాలని వామ పక్ష పార్టీలు డిమాండ్ చేసాయి. మంగళవారం పలాస స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్రాంచ్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు చాపర వేణుగోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మెహనరావు, సిపిఐ యంయల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, సిపిఎం పలాస కార్యదర్శి యన్.గణపతిలు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎలక్ట్రారల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు ఇచ్చిన ఫండ్‌ను బహిర్గతం చేయాలని అది ఎన్నికల కమీషన్ వెబ్‌సైట్‌లో ఉంచాలని ఈనెల 6వ తేదీ నాటికి ఇవ్వాలని అడిగినప్పటికీ యస్‌బిఐ ఆ వివరాలు ఇవ్వకుండా తాత్సరం చేయడం వెనుక కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ఒత్తిడి ఉందని ప్రభుత్వ సంస్థగా ఉన్న యస్‌బిఐ ఇలా చేయడం తగదన్నారు. డొల్ల కంపెనీల పేరుతో బిజేపి తీసుకున్న ఫండ్ ఎంతో తేటతెల్లమవుతుందనే ఈ వివరాలు ఇవ్వకుండా బిజేపి అడ్డుపడుతుందని దానికి యస్.బి.ఐ వంతపాడుతుందన్నారు. ఇప్పటికైనా ఆ వివరాలు ఇవ్వకపోతే యస్.బి.ఐ మీద అత్యున్నత న్యాయస్థానం కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో గోరు వాసు, దుబ్బ భాస్కరరావు, టి.భాస్కరరావు, బాలజీ, డి.బానుమతి, యన్.ఢిల్లేశ్వరి, టి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

జిల్లా కార్యదర్శి బలరాం

విశాలాంధ్ర-పలాస : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కార్మికులంతా ఐక్యమై పోరాడాలని మున్సిపల్ వర్కర్స్ ఏంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి యన్ బలరాం,యన్ గణపతి పిలుపు నిచ్చారు. మంగళవారం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మున్సిపల్ కార్మికుల సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమ్మె పోరాటం ఫలితం గానే వేతనాలు పెరిగాయని, అనేక సదుపాయాలు సాధించుకున్నారని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, గ్రాడ్యూటీ, ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియో, వంటి సదుపాయాలు పొందారని చెప్పారు. పనిముట్లు ఇవ్వాలని, పనికి తగ్గ కార్మికులను భర్తీ చేసి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సి హెచ్ మురగన్, యం రవి, దివాకర్, రమేష్, శంకర్, కుర్మారావు, గులాబీ, సీతమ్మ, శకుంతల, తిరుపతి, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

100 రోజుల పనిదినాలపై దృష్టి సారించండి

ఎంపిడిఓ భాస్కరరావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేస్తూనే, 100 రోజుల పనిదినాల పై దృష్టి సారించాలని మెళియాపుట్టి ఎంపిడిఓ జి. భాస్కరరావు అన్నారు. మంగళవారం జోదూరు గ్రామములో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు వేగవంతం చేయాలని, అదేవిధంగా వంద రోజుల పనిదినాలపై దృష్టి సారించి, ప్రతీరోజు గ్రామలలో వంద మంది వేతనదారులుకి తగ్గకుండా పని జరిగేలా చేయాలని, సమయపాలన పాటిస్తూ కొలతల ప్రకారం పనులు చేయాలని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్శనలో ఎంపీడీవో భాస్కరరావు తోపాటు ఇసి ఆదినారాయణ సిబ్బంది తదితరులున్నారు.

ఎట్టకేలకు కుంటిబద్ర, సిరుసువాడ రోడ్డుకు మోక్షం

పనులకు ఎమ్మెల్యే శాంతి శంకుస్థాపన

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం కుంటిబద్ర వయా సిరుసువాడ రోడ్ నిర్మాణానికి 1.98 కోట్ల రూపాయులు నిధులు మంజూరయ్యాయి. మంగళవారం ఈ రోడ్ పనులకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి శంకుస్థాపనచేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడీవుందని ఎమ్మెల్యే శాంతి అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ఈ ప్రభుత్వ లక్ష్యం అని ఆమె అన్నారు. ఎప్పటినుండో తాను కుంటిబద్ర రోడ్‌కు నిధులకోసం ప్రయత్నం చేశాం ఇప్పుడు రోడ్ పనులకు నిధులు కేటాయింపు టెండర్ కూడా ఖరారయిందని నిర్ణీత కాలంలో రోడ్ పనులు పూర్తవుతాయి. కుంటిబద్ర-సిరుసువాడ గ్రామాల ప్రజలకు రహదారి సమస్య తీరుతుంది అని ఎమ్మెల్యే శాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభావతి వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లే శ్రీనివాసరావు స్థానిక వైసీపీ నాయుకులు దాస్ అధికారులు పాల్గొన్నారు. కాగా తమ గ్రామాలకు రహదారి నిర్మాణం కార్యక్రమానికి కుంటిబద్ర, సిరుసువాడ, కుంటిబద్ర గ్రామాల సర్పంచ్‌లు వలరౌతు పోలినాయుడు, ఆ గతముడి పావని లు హాజరు కాక పోవడం చర్చనీయాంశంగా మారింది.

సిక్కోలు సిగలో మణిహారం

- విశాఖ-భువనేశ్వర్ వందే భారత్ రైలు ప్రారంభం
- శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ నుంచి ప్రయాణించిన ఎంపీ
- రైలు మంజూరుతో పాటు జిల్లాలో 3 స్టేషన్లలో హాల్టింగ్‌పై హర్షం

విశాలాంధ్ర-ఆమదాలవలస: జిల్లా ప్రజలకు అరుదైన అవకాశం లభించింది. ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న విశాఖ-భువనేశ్వర్ వందే భారత్ సెమీ హైస్పీడ్ రైలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి 2 రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసిన రైల్వేశాఖ, మంగళవారం ఉదయం రైలుని ప్రారం భించింది. ఈమేరకు శ్రీకాకుళం రోడ్డు నుంచి ఇచ్ఛాపురం వరకు ఎంపీ రైలులో ప్రయాణించారు. పలాసలో టీడీపీ ఇన్చార్జ్ గౌతు శిరీష, ఇచ్ఛాపురంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, నాయకులు రైలుకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా రైల్వేస్టేషన్ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఎంపీ కృషిపట్ల ప్రయాణికులు, రైల్వే అధికారులు అభినందించారు.

జిల్లాలోనే 3 హాల్టింగ్ లు.. తాజా రైలు తో రాష్ట్రం నుంచి ప్రయాణిస్తున్న వందేభారత్ రైళ్ల సంఖ్య రెండుకు చేరుకు న్నాయి. అయితే విశాఖ-భువనేశ్వర్ వందే భారత్ రైలుకు ప్రతి జిల్లాలో ఒక్క హాల్టింగ్ మాత్రమే ఇవ్వగా శ్రీకాకుళం జిల్లాలో 3 రైల్వే స్టేషన్ల కు అవకాశం కల్పించారు. దీనిపై ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రయాణికులకు ఇదో అరుదైన అవకాశమని ఆనందం వ్యక్తం చేశా రు. రైల్వేమంత్రి అశ్విన్ శ్రీ వైష్ణవ్, రైల్వే బోర్డు ఛైర్పర్సన్, ఉన్నతాధికారులకు ఈ సందర్భం గా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా నుండి రైలు బయలదేరడమే ధ్యేయంగా పనిచేస్తా... ఎంపీ రామ్మోహన్ నాయుడు

జిల్లా కేంద్ర రైల్వే స్టేషన్ అయిన ఆముదాలవలస నుండి రైలు బయలుదేరే విధంగా కేంద్ర ప్రభత్వం నుండి ఉత్తర్వులు జారీచేసే వరకు పోరాడడమే ధ్యేయంగా పనిచేస్తానని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం రైల్వే స్టేషన్ సభలో పాల్గొని అనంతరం వందే భారత్ రైలుకు పచ్చజెండా ఎగురవేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆముదా లవలస కేంద్రం గా రైలు బయలుదేరే విధంగా సంబంధిత రైల్వే మంత్రిత్వ శాఖ ద్వారా నావంతు కృషి చేస్తున్నని తెలిపారు.అలాగే కొన్ని ఎక్సుప్రెస్ రైలు జిల్లా కేంద్ర స్టేషన్ అయిన ఆముదాలవలస లో నిలుపుచేసే విధంగా చర్యలు చేపడుతు న్నామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో గ్రామీణ స్థాయి ప్రయాణీకుల కు రైల్వే సేవలు అందే విధంగా చర్యలు చేపడుతున్న నేప థ్యంలో ఆముదాలవలస రైల్వే స్టేషన్ ను ప్రత్యేక వసతులు, సదుపాయాలు కల్పించే దుకు అధికారులతో కలిసి చర్యలు తీసుకుం టు న్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేం ద్ర మోదీ దేశవ్యాప్తంగా 85 వేల కోట్ల రూపాయలతో రైల్వే ప్రాజెక్టులను మంగ ళవారం ప్రారంబించిన సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో బిజెపి నాయకులు రైల్వే అధికారులు అలాగే తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

భూవివాదంపై గిరిజనులకు అండగా కామ్రేడ్స్

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: కంచిలి మండలం కుంబరి నౌగాం పంచాయతీ తెంబురా గ్రామంలో దశాబ్దాల తరబడి గిరిజనులు సాగు చేస్తున్న భూమిపై అదే గ్రామానికి చెందిన ఓ పెత్తందారు ఆక్రమణలకు పాల్పడుతూ ఇబ్బందులు సృష్టించడంతో కంచిలి మండలానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు అండగా నిలిచారు. ఈ మేరకు మంగళవారం తెంబుర గ్రామానికి వెళ్లి కమ్యూనిస్టు నేత సాలిన నారాయణమూర్తి ఆధ్వర్యంలో పలువురు కామ్రేడ్స్ గిరిజనులకు అండగా నిలిచి భరోసా ఇచ్చారు. బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐనింటి లోకనాథం, జన్ని సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-పలాస : మందస క్రీడా మైదానం ఆవరణలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్.పి జి.ఆర్ రాధిక, అదనపు ఎస్.పి ప్రేమ్‌కాజల్‌లు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక ప్రజలకు అండగా నిలిచేందుకు గాను కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈశిబిరానికి జెమ్స్ ఆసుపత్రి సభ్యులు తమవంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. దూర ప్రాంతాల్లో ఉండడంతో మెరుగైన వైద్యసేవలు అందుబాటులో లేకపోవడంతో గిరిజనులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. శిబిరంలో అన్ని రకాల ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్‌పి జి.నాగేశ్వరరెడ్డి, రూరల్ సి.ఐ బి.ఈశ్వరరావు, మందస ఎస్.ఐ అనిల్‌కుమార్, సర్పంచ్ సి.హెచ్.యల్లమ్మ లక్ష్మణమూర్తి, పోలీసు, జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ : గురుదేవ్ చారిటబుల్ ట్రస్టు విజయనగరం సహకారంతో మధర్ వాలంటీరి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలు జిల్లా ఎస్.పి రాధిక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.పి రాధిక మాట్లాడుతూ దివ్యాంగులకు చేస్తున్నటువంటి కార్యక్రమంలో తనకు ప్రత్యేకమైన ఆనందం ఇచ్చిందన్నారు. అలాగే మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లారెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ త్వరలో ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గంలో ఉంటున్నటువంటి దివ్యాంగులకు అందరికీ కూడా సహాయ ఉపకరణాలు అందించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

పేదల కుటుంబానికి సీఎం భరోసా

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పేద కుటుంబాలకు నేను ఉన్నానంటూ సి.ఎం రిలీఫ్ ఫండ్ కింద లక్ష రూపాయలు చెక్కును రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా కాశీబుగ్గలో పల్లివూరు సర్పంచ్ మామిడి భాస్కరరావు ఆధ్వర్యంలో పుచ్చ ధర్మారావుకు అందజేశారు. దున్నవానిపేట గ్రామానికి చెందిన దున్న క్రిష్ణమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈయన మృతి చెందడంతో సి.ఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయలను కృష్ణారావు భార్య ఈశ్వరమ్మ ఈ చెక్కు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఈశ్వరమ్మకు అనారోగ్యం కారణాలు వలన రాలేకపోవడంతో ఈశ్వరమ్మ అన్నయ్య పుచ్చ ధర్మారావుకు ఈ చెక్కును అందజేశారు.

ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలి

మరో సారి అవకాశం ఇవ్వండి...
రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ త్వరలో విడుదల కానుందని, ఎన్నికల యుద్ధానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు అంతా సిద్ధం కావాలని, ప్రతీ ఇంటికి మన పాలనలో మేలు చేశాం కాబట్టి ఓటును దైర్యంగా అడిగే సత్తా మనకే ఉందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు అన్నారు.మంగళవారం వైకాపా అవిర్భావ ధినోత్సవం సందర్భంగా ప్రగతిభవన్ వద్ద వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంలో తాను మాత్రమే పనిచేస్తే సరిపోదని అందరం కలసికట్టుగా పనిచేయాలని, నాలుగేళ్ల 11 నెలలు సిఎం జగన్ ప్రజల కోసమే కేటాయించారని, ఆయన ఆశీస్సులు మేరకు తాను కూడా అన్ని వేళలా కార్యకర్తల సమస్యలపై స్పందించి వారి సమస్యలు పరిష్కరించానని కార్యకర్తలను ఏనాడు విస్మరించలేదన్నారు. తాను గెలిస్తే మీరు గెలిచినట్లేనని, ప్రతిపక్షాలకు అవకాశం ఇస్తే ద్వితీయశ్రేణి నాయకులుగా మిగిలిపోతామని ఆ అవకాశం ఇవ్వకూడదన్నారు. జిల్లాలో పలాస నియోజకవర్గం అత్యధిక మెజారిటీతో విజయం సాదించాలన్నారు. జగన్ కు ఈ ప్రాంతంపై, జిల్లాపై అత్యంత ప్రేమని అందుకే 200 పడకల కిడ్నీ ఆసుపత్రి తో పాటు పరిశోధన కేంద్రం , తాగునీటి ప్రాజెక్టుతో పాటు అన్ని గ్రామాలకు రోడ్ల సదుపాయం కల్పించారని, వీటిని.ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రాజకీయాలలో విశృత ప్రయోజనాల కోసం జగన్ ఆలోచనతో పనిచేశారని, వ్యక్తిగత ప్రయోజనాలకు తీర్చడానికి నన్ను ఇక్కడ పెట్టారన్నారు. ఎంతో కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న మీకు ఏ సమయంలో ఏ సమస్య పై వచ్చినా నేరుగా వచ్చి అడిగే హక్కు మీకు ఉందని, మీరు చెప్పిన పనులు శతశాతం పూర్తి చేయడానికి ప్రయత్నించానని అందులో తన లోపం లేదన్నారు. వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని, బూత్ లేవెల్, కస్టర్ లెవిల్ కన్వీనర్లు ఎంతో బాధ్యతగా పనిచేయాలని, ప్రతీ రోజు ఐదు పంచాయితీలో, ఆదివారం మున్సిపాలిటిలో ప్రచార సమావేశాలు ఉంటాయన్నారు. ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి మంచి చేశామని ఆత్మవిస్వాసంతో దైర్యంగా ఎన్నికలకు వెళదామని. ఎన్నికల యుద్ధం సరదాగా చె సుకుందామని పిలుపునిచ్చారు. శ్రమ, కృషిని నమ్ముకొని ముందుకు వెళదామని. వలస ఓటర్లు ఎక్కడ ఉన్నా తెప్పించాలని, ఒక్క ఓటు కూడా వదులుకోవద్దని ప్రతీ ఓటు ఎంతో విలువైందేనని అన్నారు. ఎంపి అభ్యర్థి పేడాడ తిలక్ మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి పథకాలు అందించి వారి అభివృద్ధికి దోహదపడిన సిఎం జగన్ ఒక్కరేనని అన్నారు. మంచి జరిగితేనే ఓటు వేయాలని అడిగే దమ్ముధైర్యం ముఖ్యమంత్రి జగన్ కు మాత్రమే ఉందన్నారు. మంత్రి అప్పలరాజు హయాంలోనే పలాస అభివృద్ధి చెందిందని, సీఎం జగన్ ,మంత్రి అప్పలరాజుకు ఓడించేందుకు అన్ని పార్టీలు కూటమిగా వస్తున్నాయని వారిని తిప్పికొట్టి మళ్లీ సిఎంగా జగన్ కు,మంత్రి అప్పలరాజును, తనకు ఎమ్ఎల్‌ఏగా ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపిపిలు, జెడ్పిటీసీలు, పిఎసిఎస్ అధ్యక్షులు. ఎఎంసి చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

- సర్కారీ బడులకు కొత్త రూపురేఖలు
- ఏపీ శాసన సభాపతి 'తమ్మినేని'

విశాలాంధ్ర-ఆమదాలవలస: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సమపాల్లో నడుస్తున్నాయని శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం రూ. కోటి 15 లక్షలతో నిర్మాణం చేపట్టిన సిమెంట్ రహదారిని ప్రారంభించి మాట్లాడారు. పట్టణ రహదారులు మెరుగుపరిచే క్రమంలో బొడ్డేపల్లిపేట జంక్షన్ నుంచి పూజారిపేట వరకు నిర్మాణం చేపట్టే రహదారి పనులు పూర్తి చేశారు. ప్రజా సంక్షేమం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ముందుగా మెట్ట క్కి వలస జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో 44 లక్షలతో నాడు-నేడు పనుల అదనపు గదులను నిర్మాణం చేపట్టారు. వాటిని ప్రారంభించి మాట్లాడుతూ పటిష్టమైన పర్యవేక్షణ చర్యలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యారంగం అభివృద్ధి పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించారని వివరించారు. మన విద్యార్థులు జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందే విధంగా అభ్యాసం ఉండాలని ఉపాధ్యాయులకు తెలిపారు. సిమెంట్ రోడ్డు పనులు చేపట్టిన గుత్తేదారు పేడాడ సూర్య నారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి రవి, విద్యాశాఖ అధికారులు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, అజంత, దుంపల శ్యామలరావు, చిరంజీవి, రమేష్, పొన్నాడ చిన్నారావు, ముత్తా విజయ్ కుమార్ వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి భద్రత మనందరి బాధ్యత : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉండరాదని జిల్లాలో రహదారి ప్రమాద మరణాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సామున్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. రవాణా, పోలీస్, జాతీయ రహదారి, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులకు ఆయన ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

శ్రీకాకుళం నవభారత్ బైపాస్ కూడలి వద్ద ఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అక్కడ భూ సేకరణ చేపట్టి రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను ఆదేశించారు. అలాగే సింగుపురం అండర్ పాసేజ్ లో నీరు నిలువ ఉండరాదని, హైవే పై గుర్తించిన 33 బ్లాక్ స్పాట్ లలో ఒక్కటి కూడా లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త రోడ్డు హైవేపై నరసన్నపేట వైపు వెళ్లే వాహనాల కోసం బైపాస్ ఏర్పాటు చేయాలన్నారు. ఓవర్ లోడుతో వెళ్లే వాహనాలను, క్రాసింగ్ సమయంలో జరిగే ప్రమాదాలను, హెల్మెట్ లేకుండా నడిపే ద్విచక్ర వాహనదారులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారులపై ఇష్టానురీతిన వ్యర్థాలు పోసి, వాటిని తగుల పెట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రమాదం జరిగిన గంటలోపే తక్షణ వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. ఇకపై ప్రతీ నెలా రహదారి భద్రతపై సమావేశాన్ని నిర్వహించాలని, అంతకు ముందు పోలీసు, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు జాతీయ రహదారిపై ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించి, తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించాలని చెప్పారు. జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ హైవేలపై ప్రతీ రెండు మండలాల పరిధిలో పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేశామని, 24ఇంటు7 వారు పని చేస్తున్నారని వివరించారు. హైవేలపై ప్రమాదాల కారణంగా లారీ కాబిన్లలో చిక్కుకునే వారిని రక్షించేందుకు కటర్, వెల్డింగ్ మెషిన్ లాంటివి ఎన్.హెచ్.ఏ.ఐ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. గడచిన 14 నెలల కాలంలో జిల్లాలో 709 వివిధ రకాల ప్రమాదాలు సంభవించాయని, ఇందులో 223 మంది ప్రాణాలను కోల్పోగా, 1216 మంది గాయపడ్డారని అన్నారు. సమావేశంలో జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ అధికారి ఎ.చంద్ర శేఖర్ రెడ్డి, అదనపు ఎస్పీ ప్రేమ కాజల్, డిఆర్వో ఎం. గణపతి రావు, రవాణా శాఖ అధికారి గంగాధర రావు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, ఎన్.హెచ్.ఏ.ఐ పీడీ ప్రభాకర్, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, జిల్లా పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి మోహనరావు, జెమ్స్ ఆర్ఎంఓ ప్రవీణ్, పలువురు సీఐలు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్‌లో 'నూతన' పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్అండ్ హెచ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.సంతోష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కె. రవికుమార్, డాక్టర్ టి. గుణవర్ధన్ నాయుడు, డాక్టర్ ఎన్.నాగే శ్వరరావులు నూతనంగా వ్రాసిన 'ఇంజినీరింగ్ ఫిజిక్స్' అనే పుస్తకాన్ని మంగళవారం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకం ఆవస్యకతను వివరిస్తూ జెఎన్టియుజివి యూనివర్శిటీ పరిదిలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మొదటి ఏడాది ఫిజిక్స్ కోర్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుం దన్నారు. ఈ పుస్తకావిష్కరణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి.ఆజాద్, హెచ్ఒడి డాక్టర్ ఆర్.శాంతికుమార్లు పాల్గొని రచయితలను ప్రశంశిస్తూ విద్యార్థులకు లబ్దిచేకూర్చే ఇటువంటి మరిన్ని పుస్తకాలు వ్రాయాలని అన్నారు.

తెలుగుదేశంతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-కవిటి : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బోరివంక, లోల్లపుట్టుగతో పాటు పలు గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్‌పై ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ,జనసేన కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలపై వివరించారు. వైకాపాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సంతోష్ పట్నాయక్,మణిచంద్ర ప్రకాష్, బాసుదేవ్ రౌల్లో,రంగా రౌల్లో,బి విజయ్ కృష్ణ,బార్ల చినబాబు,లోల్ల శ్రీను, శమల్లా సర్వేశ్వరరావు, బల్లెడ శ్రీపతి, బి తిరుమలరావు, పుల్లట రాజు, పుల్లట సంతోష్,ప్రగడ కళ్యాణి,రొయ్యి భాగ్యశ్రీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో సంస్కరణలు అత్యవసరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఎన్నికల ప్రక్రియలో సంస్కరణలు అత్యవసరమని, వాటిని అమలు చేయడంలో ఎలక్షన్ కమిషన్‌కు స్వయం ప్రతిపత్తి ఉండాలని విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి జీఎస్ రాజేశ్వరరావు అన్నారు. "ఎన్నికల సంస్కరణలు - ఆవశ్యకత" అన్న అంశంపై వీజీకె మూర్తి అధ్యక్షతన గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక యుటీఎఫ్ భవన్ నిర్వహించిన సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. ఎన్నికల్లో డబ్బు పాత్ర తీవ్రంగా పెరిగిందని, సామాన్యుడు పాల్గొనే పరిస్థితి లేదని, నిజమైన ప్రజా సమస్యలు చర్చకు రాకుండా సున్నితమైన కుల, మత సమస్యలపై దృష్టి మళ్ళిస్తున్నారని, చట్ట సభల్లో ప్రజలందరి అభిప్రాయాలకు ప్రాతినిధ్యం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రుగ్మతలకు దామాషా ఎన్నికల పద్ధతి పరిష్కారమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాజాగా సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్లను రద్దు చేస్తూ తీర్పు చెప్పడం మంచి పరిణామమని, ప్రజాస్వామ్య ప్రియులందరూ ఈ తీర్పును స్వాగతిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాసామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ లక్ష్యాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో ఓట్లు, సీట్లకు పొంతన ఉండడం లేదని అన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం ప్రొఫెసర్ డా. జి. లీలావర ప్రసాదరావు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు అపహాస్యం పాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో 95 శాతం పోలింగ్ అవుతోందని ఉద్ఘాటించారు. ఎన్నికల్లో అవినీతిని అరికట్టేందుకు దినేష్ గోస్వామి, తదితర కమిషన్ సిఫారసు లను పకడ్బందీగా అమలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ధన బలం, కండ బలం ఉన్నవారే రాజకీయాలను శాసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా తీసుకొచ్చిన నోటా, తదితర అంశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన అవశ్యకత తెలియజేశారు. ఈ సదస్సులో ప్రభాకరరావు, పి.సుధాకరరావు, కిషోర్, త్రినాథరావు, గణపతి, రమణ మూర్తి, రామక్రిష్ణారావు, గిరిధర్, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టరుగా కరణం శశిభూషణరెడ్డి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రాష్ట్ర ప్రభుత్వం రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టరుగా కరణం శశిభూషణ్ రెడ్డిని నియమించింది. మంగళవారం రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి సమక్షంలో శశిభూషనరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ తనను రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తనపై నమ్మకంతో అప్పజెప్పిన పనిని తూచా తప్పకుండా న్యాయం చేస్తానన్నారు.

షార్ట్ టెండరు నోటీసు

ఇచ్ఛాపురం పురపాలక సంఘములో జనరల్ నిధుల పనుల గూర్చి టెండర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఈక్రింది విధముగా పిలువబడుచున్నవి.

1. టెండరు నోటీసు నెంబర్ 67/2017-18/ఇ-1, తేది : 12.03.2024

మొత్తం పనులు సంఖ్య	: 5 (జనరల్ నిధులు)
అంచనాల విలువ రూ.	: 16.60 లక్షలు
బిడ్ డౌన్‌లోడ్ చేయుటకు ప్రారంభ తేది	:13-03-2024, ఉదయం 11.00 గం లకు
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయుటకు ఆఖరు తేది	:16-03-2024, మధ్యాహ్నం 3.00 గం.ల వరకు
బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది	: 16-03-2024, సాయంత్రం 4.00 గం.ల వరకు
ప్రైస్ బిడ్ తెరచు తేది	: 16-03-2024, సాయంత్రం 5.00 గం.ల వరకు

మిగిలిన వివరములకు https://www.e-procurement.gov.in నందు చూడగలరు మరియు ఫోన్ నెంబర్ 08947-231176 మరియు సెల్ నెం. 9553296629.

సం.//- కమీషనర్
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం:తాను మంచిచేశానని భావిస్తేనే ఓటు వేయాలని ప్రజల్ని కోరే నేత ఈ ప్రపంచంలో సిఎం వైఎస్ జగన్ ఒక్కరు మాత్రమేనని, దమ్మున్ననేత మన జగనన్న అని వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళంలోని వైసిపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగతమహానేత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ స్వార్ధరాజకీయాలకోసం పొత్తులు పెట్టుకున్న విపక్షాలు ఇప్పటికీ ఎక్కడ ఎవరిని పోటీకి దింపాలో కూడా తేల్చుకోలేకపోతుండడం వారి బలహీనతకు సంకేతంగా తెలుస్తోందని అన్నారు. సిఎం వైఎస్ జగన్ బలం, బలగం ఈ రాష్ట్ర ప్రజలేనన్న వాస్తవాన్ని విపక్షాలకు ఇప్పటికే అర్థమై ఉంటుందన్నారు. గత ఐదేళ్లలో ఈ రాష్ట్ర ప్రజలకు కుటుంబాలవారీగా ఎవరికి ఎంత సంక్షేమం అందిందో సీఎం జగన్ లేఖలతో స్పష్టం చేస్తున్నారని, అలా చెప్పగలిగే ధైర్యం, దమ్మూ ఈ రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పాలించిన చంద్రబాబుకు ఉందా అని సవాల్ చేశారు. కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కక్షతో, ఎలాగైనా అధికారంలోకి రావాలనే దాహంతో చంద్రబాబు బీజేపీతో పొత్తుకు కాళ్లావేళ్లాపడ్డారు. అంతేకాదు, దానికి కన్నా ముఖ్యమైన విషయం మరోటి ఉంది. తనను కేసులు చుట్టుముట్టడంతో వాటి నుంచి తనను తాను కాపాడుకోవాలనే దుగ్ధతో ఆయన పొత్తుకు తహతహలాడారు. చంద్రబాబు చాలా నిస్సహాయమైన పరిస్థితిలో ఉన్నారు. ఈ నిస్సహాయత నుంచి చేయూత కోసం బీజేపీ పంచన చేరారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమాల్లో యువనేత ధర్మాన రామమనోహర్ నాయుడు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, శ్రీకాకుళం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎంవీ పద్మావతి, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, గొండు రఘురాం, చల్లా అలివేలుమంగ, అందవరపు ప్రసాద్, అందవరపు రమేష్, సాదు వైకుంఠం, రఫీ, పీసా గోపి, పి సుగుణ రెడ్డి, పొన్నాడ రుషి, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, సిజ్జు, మార్పు పృథ్వి, గంగు శారద, నల్లి ఆశా దీపిక, గుంట జ్యోతి, రత్నాల నరసింహమూర్తి, మహమ్మద్ బేగ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

హిరమండలం,: ఘనంగా వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవంను మండలవైస్సార్సీపీ

నాయకులు కార్యకర్తలు మంగళవారం హిరమండలంలోని దివంగత ముఖ్య మంత్రి డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంవద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలను పంచారు. 14వ వసంతం లోకి అడుగు పెడుచున్నసందర్భంగా మహా నేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయసాధనకు తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలు కు మంచి పాలన అందిస్తూ న్నారని మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని వైస్సార్సీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగవల్లచిన్నారావు, లుకలాపు వరప్రసాద్, సర్పంచ్‌లు డి సుందరమ్మ, మూకళ్ల చిన్నయ్య, వై ప్రసాద్‌తోపాటు వైస్సార్సీపీ నాయకులు టి మాధవ్ రెడ్డి, టి.తవుడు, అల్లు కృష్ణారావు, వి.బాలరాజు, నక్క ఆనంద్, పొట్నూరు సింహచలం, వి గణపతి, రామారావు, రమణ, రాడ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : సోంపేట పట్టణంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దాసు, సర్పంచ్ ప్రభావతమ్మ, పలువురు వైకాపా నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసు మాట్లాడుతూ వైఎస్సార్ మరణం తర్వాత జాతీయస్థాయిలో ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొంటూ చివరకు జైలుశిక్షలు కూడా భరిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించి గడచిన ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సాగిస్తున్న పరిపాలన దేశంలోనే ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శిలగాన భాస్కరరావు, శ్రీనివాస్ పాణిగ్రాహి, తెల్లి వైకుంఠరావు, పొడుగు కామేష్, పిట్ట హేమారావు, ఉపసర్పంచ్ పొందూరు సిరమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగాం : వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద

ఘనంగా ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం వైఎస్ఆర్సిపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మండల పార్టీ అధ్యక్షులు తమరి పాల్గొనరావుతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి సర్పంచ్ పోలాకి మోహన్ జె సి ఎస్ మండల కన్వీనర్ జద్యాడ జయరాం, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ రావు, నందిగామ మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ, సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్గీయ బొడ్డేపల్లి 101వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాల్ రావు 101వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘ నంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమదాలవలస మాజీ ఎమ్మెల్యే, పిసిసి ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి కొత్త రోడ్డు కూడలి వద్ద ఉన్న రాజగోపాల్ రావు విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రైతాంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో రాజగోపాల్ రావు పాత్ర కీలకమైందన్నారు. ఆమెతోపాటు జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బసవ షణ్ముఖ రావు, ఆమదాలవలస నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు లఖినేని సునీల్ కుమార్‌లు ఉన్నారు.

కళింగ జాతి ఆత్మగౌరవం కీర్తిశేషులు బొడ్డేపల్లి రాజగోపాలరావు అని బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అన్నారు. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు 101వ జయంతి సందర్భంగా విగ్ర హానికి పూలమాలవేసి నివాళు

లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళింగ జాతి గౌరవాన్ని దేశ నలుమూలలా చాటి చెప్పిన ఏకైక వ్యక్తి రాజగోపాలరావు అన్నారు. సన్రైజ్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ కుమార్, రాజగోపాలరావు కోడలు డాక్టర్ బొడ్డేపల్లి యామిని నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

-బూర్జ వైస్ ఎంపీపీ సూర్యారావు

మహనీయుని మరువలేము... స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు రైతాంగానికి జిల్లాకు చేసిన సేవలు మరువ లేనివని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు అన్నారు. రాజగోపాల్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వర్గీయ రాజగోపాల్‌రావు

మహనీయుడని ఆయన సేవలు మరువ లేనివని ప్రశంసించారు. డాక్టర్ చింతాడ రామ్మోహన్ రావు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

సోంపేట: దివంగత మాజీ ఎంపీ వంశధార సాధకుడు బొడ్డేపల్లి రాజగోపాలరావు 101వ జయంతి కార్యక్రమం సోంపేటలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. వైద్యులు డాక్టర్ ఎ.వి.రామకృష్ణ, డాక్టర్ జోగినాయుడు, దుప్పల చలపతి, గుంట లచ్చయ్య, పైడి పట్టాభి, తదితరులతో కలిసి బొడ్డేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు బొడ్డేపల్లి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో టాక్సీ యూనియన్ సభ్యులతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శాంతిపై అసమ్మతి నేతలకు బుజ్జగింపులు విఫలం?

విశాలాంధ్ర-కొత్తూరు : స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతికి, ఆమె కార్యక్రమాలకు దాదాపు ఏడాది పైగా దూరంగా ఉంటున్న ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ గోగుల మాధవి వరప్రసాద్‌నాయుడు స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి ప్రతినిధి పడా ల లక్ష్మణరావులను బుజ్జగించాడానికి రెండు రోజుల క్రితం వైసీపీ ముఖ్య నాయకులు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు కొత్తూరు వచ్చి అసమ్మతి నేతలతో చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. తమ దగ్గర ఓట్లు లేవని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అంటున్నారు. ఇంతకాలం ఆమె వల్ల రాజకీయంగా ఎంతో నష్టం జరిగింది. ఇపుడు ఎన్నికలు వస్తూన్నాయని, మాతో చర్చలు ఆమె ఇంతవరకు మాకు చేసింది చాలు. మేము వైసీపీ పార్టీకి ,సీఎం జగన్ మోహన్‌రెడ్డికి వ్యతిరేకులం కామని, తనవద్దకు వచ్చిన వైసీపీ పాతపట్నం పరిశీలకులు కరిమి రాజేశ్వరరావుతో అన్నట్లు తెలిసింది. కాగా గోగుల వరప్రసాద్ నాయుడు దివంగత కొత్తూరు మాజీ ఎంపీపీ గోగుల చల్లం నాయుడు కుమార్డు 2019 ఎన్నికల్లో పాతపట్నం వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి విజయానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన రెండేళ్ల క్రితం కన్నుమూశారు అదే కుటుంబానికి చెందిన గోగుల వరప్రసాద్ నాయుడుకు గ్రామ సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావును కూడా రాజకీయంగా దూరం పెట్టడమే కాదు కొన్ని ఇబ్బందులు పడ్డారని వారి అనుచరులు విమర్శలు చేస్తున్నారు. ఇపుడు రాబోయే ఎన్నికల్లో పాతపట్నం వైసీపీ టిక్కెట్ సిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతికే దాదాపు ఖరారయిన నేపథ్యంలో కొత్తూరు ప్రాంతంలో తమకంటూ అనుచరులున్న గోగులతో, స్థానిక కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాలతో సయోధ్యకు ఎమ్మెల్యే శాంతి వైసీపీ పెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు సాఫల్యం అవుతాయో వేచి చూడాలి.

సంకల్ప బలంతో ఏదైనా సాధించవచ్చు

- మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి

విశాలాంధ్ర-కవిటి: సంకల్పబలం వుంటే ఏదైనా సాధించ వచ్చు అని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు మంగళ వారం జగతి వి వి ఆర్ విజ్ఞాన భారతి పాఠశాలలో 44 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు గతంలో చదిన చదువు వర్తమానం లో చదవకపోతే నిరక్షరాస్యులు అవుతారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, దృడ సంకల్పంతో విద్యను అభ్యసించాలని అపుడే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని అన్నారు. సెల్ ఫోన్లు వినియోగం కు దూరంగా ఉంచాలని విద్యార్థుల తల్లి దండ్రులకు సూచించారు. బల్లెడ కృష్ణారావు మాట్లాడుతూ బీ వి కే పాఠశాల పిరమిడ్లు తయారుచేసే శాస్త్రవేత్తలు తయారు

చేయలేక పోయిన సమాజానికి ఉపయోగపడే వ్యక్తులును తీర్చిదిద్దుతుందని అన్నారు. దేశ భక్తి, నైతిక విలువలతో కూడిన విద్య బీ వి కే లో లభిస్తుందని అన్నారు. ప్రధానవక్త ధర్మరాజు మాట్లాడుతూ నేటి విద్యార్థులు విద్యను అయితే అభ్యసిస్తున్నారుగానీ క్రమశిక్షణ కొరవడిందని అన్నారు. భారతీయత, జాతీయత, ఆధ్యాత్మికత విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. అది బీ వి కే పాఠశాలల్లో మాత్రమే లభిస్తుందని అన్నారు. ఆనంతరం విద్యార్థులు వివిధ రకాల పిరమిడ్లు ను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భాహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పూడి వరప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ పొందల జానకి రామయ్య, ప్రధానాచార్యా డిల్లేశ్వర రావు, భావన నారాయణ మూర్తి, బార్ల జగన్నాథం, ఆరంగి త్రివిక్రమరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరికివలస పంచాయతీలో తేదేపా నాయుకులు ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... ఈ మండలం ఆరికవలస పంచాయతీలోగల ఆరికవలస మహాదేవపురం గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంటు అభ్యర్థిగా పనిచేస్తున్న పోటీ చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు ఆధ్వర్యంలో మండలంలో కల తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల ఘనత బొడ్డేపల్లికే దక్కుతుంది

కాంగ్రెస్ నాయకులు డా. జీవితేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత దివంగత పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాలరావుకే దక్కుతుందని కాంగ్రెస్ నాయకులు డా. జీవితేశ్వరరావు అన్నారు. మంగళవారం బొడ్డేపల్లి రాజగోపాలరావు 101 జయంతి సందర్భంగా డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో కాశీబుగ్గ కె టి రోడ్డు లో గల బొడ్డేపల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ప్రాతినిధ్యం వహించి జిల్లా ఖ్యాతిని నలుదిశలా విస్తరించారని అన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. సహకార రంగంలో చక్కెర కర్మాగారం జిల్లాలో నెలకొల్పడంలో ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తే కలకాలం గుర్తు పెట్టుకుంటారనేందుకు రాజగోపాలరావు జిల్లా పట్ల అంకిత భావంతో చేసిన సేవ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వజ్జ బాబురావు,దువ్వాడ శ్రీహర్ష, చాపర వేణుగోపాల్,బమ్మిడి నాగేశ్వరరావు, నంబాల కోదండరావు, దామోదర్, మౌళి,దువ్వాడ హెంబాబు చౌదరి, సనపల సింహాచలం,బడ్డ నాగరాజులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ సాధించాలి

విశాలాంధ్ర-సోంపేట : త్వరలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి పట్టుదల, కృషితో పరీక్షలు చక్కగా రాసి ఉత్తమ ప్రతిభ సాధించాలని సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక ప్రతినిధులు కోరారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంతో పాటు మందస, పలాస మండలాల్లో నిరుపేద వర్గాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారిలో సోంపేట పట్టణానికి చెందిన 60 మందికి మంగళవారం పరీక్ష సామాగ్రి అట్ట, పెన్ను, కంపాస్ బాక్స్, పొడవు స్కేళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు దేవాడ మోహనరావు, ఉపాధ్యక్షుడు బీన ఆనంద్, కార్యదర్శి దుద్ది వీర్రాజు, కార్యనిర్వాహక సభ్యుడు దుద్ది శ్రీనివాస్, బల్ల బాబూరావు, తడక మాధవరావు, దుద్ది బాలరాజు మాట్లాడారు. మంచి ఆలోచన విధానం, చక్కని ప్రణాళిక, దూరదృష్టితో చదువుల్లో చక్కగా రాణించి ఉన్నత భవిష్యత్తుకు సోపానం వేయాలని కోరారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులను ఉన్నత చదువులకు తన సహకారం అందజేస్తానని దుద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బల్ల జానకిరావు, బంజు లోకనాథం, బల్ల కాంతారావు, దూగాన లోకనాథం, జాక కేశవరావు, మజ్జి అంబికేశ్వరరావు, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : జిల్లా ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కలుగుతుందని జిల్లా ఎస్.పి జి.ఆర్ రాధిక అన్నారు. మంగళవారం పూండి సాయి వినత్ కళాశాలలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస నియోజకవర్గం మందస, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లో నియోజకవర్గ స్థాయి క్రీడలు నిర్వహించామని, చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా అవసరమని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎ.ఎస్.పి ప్రేమ్‌కాజల్, కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వరరెడ్డి, సి.ఐలు కె.ఈశ్వరరావు, సూరిబాబు, ఎన్.హెచ్.వి.ఆనంద్, వజ్రపుకొత్తూరు ఎస్.ఐ సి.హెచ్.రామారావు, కాశీబుగ్గ ఎస్.ఐ పారినాయుడు, ఎ.ఎస్.ఐ జున్నారావు, కళాశాల అధిపతి డాక్టర్ కోదండరావు, డాక్టర్ లీలావతిలు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో మహిళలకు గౌరవం

రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోనే మహిళలకు అరుదైన గౌరవం దక్కిందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం కాశీబుగ్గ సంత మైదానంలో ఏర్పాటు చేసిన చేయూత నాలుగో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని, అందులో భాగంగా మహిళలకు చేయూత పథకం క్రింద నాలుగు విడతల్లో రూ. 75 వేలు ప్రతీ మహిళ ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల్లో జగనన్న ఇళ్ళ పట్టాలు మొదలుకొని వివిధ సంక్షేమ పథకాలు మహిళలు పేరుతోనే అమలు చేసి వారి పట్ల జగన్ కు ఉన్న చిత్త శుద్ధిని నిరూపించుకున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ముందంజలో ఉన్నారంటే జగనే కారణమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, ఉంగ సాయికృష్ణ, హనుమంతు వెంకటరావు, వైఎస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, బల్లయ్య, శిష్టి గోపి, బెల్లాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, మెప్మా అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంతోనే మహిళలకు స్వావలంబన

రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ తిలక్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని మహిళలకు స్వావలంబన కార్యక్రమం చేపట్టి, ఆర్థిక పరిపుష్టిని కల్పించడం జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పార్లమెంట్ అభ్యర్థి పేడాడ తిలక్ అన్నారు. మంగళవారం

సంతబొమ్మాళి కార్యాలయం వద్ద మహిళలకు 11 కోట్ల రూపాయలు విలువైన చెక్కులను వివిధ గ్రామ సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలతోనే కుటుంబాలు ఆర్థిక పరంగా నిలదొక్కుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, సంతబొమ్మాళి మండలం జడ్పీటీసి పాల వసంత రెడ్డి, మండలం పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకుల (గోవిందరావు) మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి సుగురామిరెడ్డి, వెలుగు ఏపిఎం సూర్యనారాయణ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జలుమూరులో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం జలుమూరు మండలంలో ఎంపీపీ వాన గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని గంగాధరపేట జంక్షన్ వద్ద ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ వైసీపీ పాలనలోనే పేదలకు మేలు జరిగిందన్నారు. ఆయనతోపాటు ధర్మాన జగన్మోహన్ రావు, పైడి విఠ్ఠలావు తదితరులు పాల్గొన్నారు.

- సారవకోటలో వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు... సారవకోట మండల కేంద్రంలో వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, స్థానిక వైసీపీ నేతలతో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు వైసీపీ ప్రభుత్వం సమన్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-జలుమూరు: పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని సర్పంచ్ దామ మన్మధరావు అన్నారు. జలుమూరు మండలం పాగోడు సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఆయన మాట్లాడుతూ స్పెషలిస్ట్ వైద్యులను ఇంటి వద్దకే పంపించి వైద్య పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆయనతో పాటు వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమామిడిపల్లిలో సూపర్ సిక్స్

విశాలాంధ్ర-సోంపేట : ఈమండలం మామిడిపల్లి పంచాయతీ చిన్నమామిడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ మేనిఫెస్టోకు సంబంధించి సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టోతో పాటు సూపర్‌సిక్స్‌కు సంబంధించి ఆరు ప్రధాన హామీలు గూర్చి వివరించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంగారు త్రినాథ్, బచ్చల సారధి, సంగారు హరికృష్ణ, సంగారు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలోని రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణ పరమహంస జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. పూజా కార్యక్రమాలు, ఊరేగింపు, భజనలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో పాటు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరుడాచలం శంకరరావు, మండపాటి అప్పారావు, గేదెల రామకృష్ణ, మలిపెద్ది వేణు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-పలాస: చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ దువ్వాడ మీనాక్షి అన్నారు. మంగళవారం కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అల్లుకోల, సున్నాడ, రెంటికోట అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పఖ్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 9 నుంచి 23 తేదీ వరకు జరిగిన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఇసిసిఇ డే నిర్వహించారు. చిన్నారులకు సంబంధించి ఈ సెంటర్లకు వచ్చే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లల అభివృద్ధి, శారీరక, భాషా, మేధోభివృద్ధి, గణిత, భావోద్వేగ అభివృద్ధులు గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ ఎస్.సరస్వతి, హెచ్.ఎం టి.మోహనరావు, అంగన్వాడీ సిబ్బంది, చిన్నాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలు తమ హక్కులను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మహిళలు తమ హక్కులను వినియోగించుకోవాలని స్పందన వాలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పంచిరెడ్డి కృష్ణారావు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ధర్మవరం గ్రామంలో జాతీయ ప్రత్యేక సేవా పథకంలో భాగంగా నాలుగవ రోజు మహిళా హక్కుల పరిరక్షణ పై కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవించబడాలని విద్యా ఆరోగ్య విషయాలలో వారు ప్రాథమిక దశలోనే తెలుసుకోవాలని తెలియజేశారు మహిళలు ఇప్పుడు అనేక రకాలుగా అనేక రంగాల అభివృద్ధి చెందు తున్నారని వారు వారసత్వంగా పొందినటువంటి ఆస్తి హక్కును సరైన క్రమంలో ఉపయోగించు కోవాలని తెలియజేశారు ఈ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి తాతారావు వాలంటీర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.